మినీ మేడారం జాతరను విజయవంతం చేయాలి

ఆదివాసీ సంఘాలతో పీవో సమన్వయ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న పీవో చిత్రామిశ్రా

ఏటూరునాగారం, నవంబర్ 12 : వచ్చే మినీ మేడారం జాతర సమన్వయం తో విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా అన్నారు. ఈ మేరకు మంగళవారం ఐటీడీఏలో ఆదివాసీ సం ఘాలతో జాతర నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర విజయవంతం చేయడంపై సలహాలు, సూచనలు స్వీకరించారు. మేడారం మినీ జాతరను పురస్కరించుకుని ఆదివాసీ గ్రామా ల్లో నిర్వహించే పిల్ల జాతరకు రోడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వివిధ సంఘాలకు చెందిన నాయకులు కోరారు. ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించే విధంగా ద్వారాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఐటీడీఏ పరిధిలో 60 ఇల వేల్పుల గుడి నిర్మాణాలు, గద్దెలు, పూజలకు సంబంధించిన ఖర్చులు ఇవ్వాలని కోరారు. ఐటీడీఏ పాలక మండలి సమావేశంలో ఆదివాసీ గూడేల్లో ప్రధానంగా వ్యవసాయం రంగం అభివృద్ధి చేయాలన్నారు. ములుగు జిల్లాలోని చెరువుల్లో నీటి నిల్వ చేసి వ్యవసాయ రంగానికి చేయూతనివ్వాలని కోరారు. ఏజెన్సీ చట్టాలు, ఆర్‌వోఎఫ్‌ఆర్, పెసా చట్టాలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో డీడీ పోచం, ఈఈ వీరభద్రం, ఎస్‌వోలు రాజ్‌కుమార్, సురేశ్‌బాబు, డీటీ అనీల్, పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పొడెం రత్నం, పొడెం బాబు, మైపతి అరుణ్‌కుమార్, మడి సాయిబాబు, దబ్బ సుధాకర్, కబ్బాక శ్రావణ్, కొత్త సురేందర్, వట్టం సుభద్ర, పాయం అనిత, భాగ్యలక్ష్మి, రవి, సుధాకర్, నాగేశ్వర్ రావు, కోట నర్సింహులు, పొడెం శోభన్, ముద్దబోయిన రవి, రాజు పాల్గొన్నారు.

జన్ జాతీయ గౌరవ్ దివస్‌కు ఏర్పాట్లు చేయాలి

జాకారంలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

ములుగురూరల్, నవంబర్ 12 : గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 15న గిరిజన యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలకు అధికారులు ఏర్పా ట్లు పూర్తి చేయాలని కలెక్టర్ టీఎస్ ది వాకర ఆదేశించారు. మంగళవారం ఆ యన జాకారం వైటీసీలోని యూనివర్సిటీ ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేడుకలకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరవుతున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్, కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమీక్షలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో వెంకటేశ్, డీఎల్‌పీవో దేవరాజు, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.

సుగంధ పంటల సాగుకు సాయం అందేలా చూడాలి


గవర్నర్‌ను సన్మానిస్తున్న సాంబశివరెడ్డి

మంగపేట, నవంబర్ 12 : సుగంధ పంటల సాగుకు కేంద్రం నుంచి సాయమందేలా చూడాలని మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కోరినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మంగళవారం స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లింగప్పతో పాటు గవర్నర్‌ను కలిసి సన్మానించి, సుగంధ ద్రవ్యాల పుస్తకాన్ని అందజేశారు. వివిధ రకాల సుగుంధ పంటల సాగుకు అవసరమైన సహకారం అందించాలని లేఖ ద్వారా కోరినట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం దాని అనుబంధ రంగాలతో పాటు, కుల వృత్తులు, పల్లెల్లో కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు మంజూరయ్యేలా చూడాలని లేఖలో గవర్నర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు.

మండలంలో వరుస క్షుద్ర పూజలు

మొన్న కుదురుపల్లి వాగులో.. నిన్న మహదేవపూర్‌లో..

మహదేవపూర్, నవంబర్ 12 : మండలంలో వరస క్షుద్ర పూజలతో ప్రజలు బేంబేలెత్తుతున్నారు. ఈ నెల 10న కుదురుపల్లి వాగు వద్ద వేరే ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఓ వ్యక్తితో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న ఆనవాళ్లను గుర్తించి స్థానికులు వారిని చితకబాదిన విషయం తెలిసిందే. ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని 11న తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. తాజాగా మంగళవారం మండలకేంద్రంలోని పొచిరెడ్డి ఇంటి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు ఉండడం మండలంలో కలకలం సృష్టించాయి. క్షుద్ర పూజలు చేసిన ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. పోలీసులు సదరు వ్యక్తులను పట్టుకునేందుకు గాలిస్తున్నారు. కొందరు కేటుగాళ్ల కాసుల కక్కుర్తికి అమాయక ప్రజల్లో మూఢ నమ్మకాన్ని నింపి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు, అధికారులు మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మండలవాసులు కోరుతున్నారు.

జంగేడులో వధూవరులను ఆశీర్వదిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

వధూవరులకు మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆశీర్వాదం

కృష్ణకాలనీ, నవంబర్ 12: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడుకు చెందిన సింగరేణి జనరల్ మజ్దూర్ ఆముదాల రామ్ చందర్, కమల దంపతుల కుమారుడు జీవన్ తేజ, సోనాలి వివాహ రిసెప్షన్, లక్ష్మీనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుర్ర సదానందం– రమాదేవి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హల్దీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టేకుమట్ల మండలం, ఎంపేడు గ్రామ మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య – రాజేశ్వరి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా వారి ఇంటి వద్ద నిర్వహిస్తున్న హల్దీ లో పాల్గొని నవ్యను దీవించారు. ఆయన వెంట ఆయా వార్డుల కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మంగళపల్లి తిరుపతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, నాయకులు సెగ్గం సిద్ధు, మోతె రాజు, ఆకుదారు రాయమల్లు, మేనం రాజేందర్, పులి రవి, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్ పటేల్, అమరగొండ భిక్షపతి, తిరుపతి తదితరులు ఉన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తక్షణమే అభివృద్ధి పనులు ప్రారంభించాలి

- కాళేశ్వరంలో టోల్ గేట్ ఏర్పాటు చేయండి
- నూతన ఆర్చ్ పనులు మొదలు పెట్టండి
- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 12 : కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం అభివృద్ధికి చేపట్టిన టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డ్రైనేజీ పనులు పూర్తి చేసేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టాలని, కాళేశ్వరం బస్టాండ్ నుంచి గోదావరి నది వద్దకు వెళ్లే దారిలో స్పీడ్ బ్రేకర్లు ప్రమాదకరంగా ఉన్నందున సౌకర్యవంతంగా మార్చాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గోదావరి ప్రధాన ఘాట్ వద్ద మహిళలు దుస్తులు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదిక నిర్మించుటకు, మెయిన్ ఘాట్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం పనులు పూర్తి చేసేందుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని, టాయిలెట్ బ్లాక్స్ పనులకు నిధులు మంజూరు చేశామని, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో కాళేశ్వరం టోల్ గేట్ ఏర్పాటు చేసి, వచ్చే ఆదాయంతో గోదావరి నది ఘాటు వద్ద పరిశుభ్రత పనులు, స్నాన ఘట్టాలు, ఘాట్ వద్ద విడిచిన బట్టలు, పాలిథిన్ కవర్స్ వ్యర్థాలు శుభ్రం చేసే పనులు, ట్రాక్టర్ ద్వారా వ్యర్థాలు డంపింగ్ యార్డ్‌కు తరలించే పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థల సేకరణ చేయాలని, సులబ్ నుంచి వెలువడే మురుగు నీరు గోదావరిలో కలువకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి నది మెట్ల వద్ద శాశ్వత షవర్లు ఏర్పాటు చేయాలని, మెయిన్ ఘాట్ వద్ద శాశ్వత ప్రాతి పదికన టాయిలెట్ బ్లాక్స్ నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మెయిన్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన రెండు మంచినీటి ట్యాంకుల వద్ద డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయించాలన్నారు. మెయిన్ ఘాట్ నుంచి వీఐపీ ఘాట్ వరకు గోదావరి నది ఒడ్డున అదనపు ఘాట్ నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. మహదేవ్‌పూర్– కాళేశ్వరం క్రాస్ రోడ్‌పై గతంలో ఉన్న దేవస్థానం ఆర్చి గేటును కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లు తీసుకొచ్చే సందర్భంలో తొలగించినందున తిరిగి నూతన ఆర్చి నిర్మాన పనులు మొదలుపెట్టాలని జాతీయ రహదారుల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవస్థానం, పంచాయతీరాజ్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

వైద్యశాఖ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఆయన డీఎంహెచ్‌వో, ప్రభుత్వ ప్రధాన దవాఖాన పర్యవేక్షకుడు, వైద్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. వైద్య సిబ్బంది ప్రతిరోజూ తప్పనిసరి గూగుల్ టైం పాండ్ ఫొటోలను గ్రూపులో పెట్టాలన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్, జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జోనల్ క్రీడలు

ములుగురూరల్, నవంబర్ 12 : జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ జోనల్ క్రీడలు మంగళవారం కొనసాగాయి. టెన్నికాయిట్ అండర్–14, 17,19 విభాగాల్లో జాకారం గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. చెస్ అండర్–14 మంథిని, అండర్–17ఏటూరునాగారం, అండర్–19 మంథని నిలిచాయి. ఖోఖో అండర్–14 మంథిని జట్టు నిలిచింది. కబడ్డీ, వాలీబాల్ క్రీడలు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు వైద్యం అందించేందుకు రాయినిగూడెం పీహెచ్‌సీ, గురుకుల పాఠశాలల వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించారు. గురుకుల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, డీసీవోలు భిక్షపతి, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్వర్లు, వైద్యులు సీహెచ్ రాము లు, జాయిసీ రాచెల్, వెంకన్న, తిరుమల, నసీమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

ములుగురూరల్, నవంబర్ 12 : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని డీడబ్ల్యూవో శిరీష అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వరంగల్ నెహ్రూయువ కేంద్రం, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మాదవద్రవ్యాల నియంత్రణపై ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కవిత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించగా శిరీష హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. అనంతరం మాదవద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా నార్కొటిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సైక్రియాటిస్ట్ నమ్రత, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకుల పల్లి మధు, అధ్యాపకులు అనిల్‌కుమార్, భాస్కర్, రాధిక, శిరీష, సరిత, ఉదయశ్రీ, తేజులత, నాగమణి, లక్ష్మయ్య, రామారావు పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన విదేశీయులు

వెంకటాపూర్, నవంబర్ 12 : బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని ఇటలీ దేశానికి చెందిన సెల్వియా, స్విడన్‌కు చెందిన వీ అన్నారు. మంగళవారం రామప్ప దేవాలయాన్ని వారు హైదరాబాద్‌కు చెందిన రోషన్‌తో కలిసి సందర్శించారు. అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్స్ వివరించారు. రామప్ప శిల్పసంపద అద్భుతమని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువులో బోట్ షికారు చేశారు.

భక్తులకు మెరుగైన వైద్యసేవలందించాలి

రేగొండ, నవంబర్ 12 : తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలపై జరిగే జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆయన రేగొండ పీహెచ్‌సీని సందర్శించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. దవాఖాన నిర్వహణ, రికార్డులు, సిబ్బంది పనితీరుపై వైద్యాధికారి హిమాబిందును అడిగి తెలుసుకున్నారు. జాతర గత అనుభవాలు, ప్రస్తుత పరిస్థితిపై సిబ్బందితో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒకరూ జాతర విధులకు హాజరు కావాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళల భద్రత షీ టీం లక్ష్యం : ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, నవంబర్ 12: మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని, మహిళల భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో షీ టీం పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు, విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం 87126 58162 నంబర్‌కు కాల్ చేయాలని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమేశ్, షీటీం ఎస్సై ఫజల్ ఖాన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, డబ్ల్యూపీసీ శిరీష, కానిస్టేబుల్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

మెరిట్ లిస్ట్‌పై అభ్యంతరాల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 12 : జిల్లాలోని ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం) పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై ఉంచినట్లు డీఎంహెచ్‌వో మధుసూదన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలు సరి చూసుకొని, అభ్యంతరాలు ఉంటే 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని తెలిపారు. సాయంత్రం 5 తర్వాత అభ్యంతరాలు స్వీకరించమని, ఎంపికలో పరిగణలోకి రావని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మల్హర్, నవంబర్ 12 : మండలంలోని తాడిచెర్ల గ్రామంలో తమ్మిశెట్టి సత్యనారాయణ, బండారి నరసింహ రామయ్య, కామ శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు.

జాబితాలో పేరున్నా రుణమాఫీ కాకపాయె..

బ్యాంకు చుట్టూ తిరుగుతున్న మహిళా రైతు


చిలకమ్మ

వాజేడు, నవంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో తన పేరు ఉన్నా బ్యాంకులో తీసుకున్న అప్పు మాఫీ కాకపోవడంతో ఓ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నది. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహిళా రైతు మడప చిలకమ్మ 2019లో స్థానిక ఎస్‌బీఐ బ్యాంకులో పట్టా పాస్‌బుక్ పెట్టి రూ.1.10 లక్షలు లోన్ తీసుకుంది. రుణమాఫీలో భాగంగా అసలు వడ్డీతో కలిపి రూ.1.49 లక్షలు మాఫీ అయినట్లు జాబితాలో పేరు వచ్చింది. బ్యాంకు ఖాతాలో మాత్రం రుణమాఫీ నగదు జమ కాలేదు. ఈ విషయమై మేనేజర్‌ను అడుగగా రెన్యూవల్ చేసుకోకపోవడంతో మాఫీ అయిన నగదు బ్యాంకులో జమ కాలేదని చెప్పినట్లు ఆమె మంగళవారం తెలిపింది. అప్పు కింద తనకు వచ్చే ఆసరా పింఛన్ డబ్బులు సైతం తీసుకోకుండా మేనేజర్ ఖాతాను హోల్డ్‌లో ఉంచినట్లు తెలిపింది. సోమవారం బాధితురాలు కలెక్టర్ దివాకరనను గ్రీవెన్స్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించింది. కలెక్టర్ సూచనతో బ్యాంక్ ఎల్‌డీఎం ఎస్‌బీఐ వాజేడు బ్రాంచ్ మేనేజర్‌కు ఫోన్ చేసి హోల్డ్ తీసి పింఛన్ డబ్బులు ఇవ్వాలని ఆదేశించారు. ఖాతాలో రూ.40 వేలకుపైగా పింఛన్, రైతు బంధు డబ్బులు ఉండగా మేనేజర్ రూ.16 వేలు మాత్రమే ఇచ్చాడని, మి గతా నగదు ఇవ్వడం కుదురదు అన్నారన్నా రు. తీసుకున్న అప్పులో సగం రూ.75 వేలు చెల్లిస్తే అప్పు మాఫీ చేస్తానని అంటున్నాడని బాధిత మహిళా రైతు పేర్కొంది. కలెక్టర్ స్పం దించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నది. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ హరిరామ్‌ను 'నమస్తే తెలంగాణ' ఫోన్లో వివరణ కోరగా తాను ఎవరిని ఇబ్బంది పెట్టలేదన్నా రు. మహిళా రైతు 2013లో లోన్ తీసుకొని 2016లో రెన్యూవల్ చేసుకుందని, అప్పటి నుంచి రెన్యూవల్ చేసుకోకపోవడం వల్ల రుణమాఫీ జాబితాలో పేరు వచ్చినా ఖాతాలో నగదు జమ కాలేదన్నారు. బ్యాంకు రూల్స్ ప్రకారం ఖాతాను హోల్డ్‌లో పెట్టానని, ఎల్‌డీఎం ఆదేశాల మేరకు పింఛన్ డబ్బులు ఇచ్చినట్లు చెప్పారు. తీసుకున్న అప్పులో మాఫీ అయిన నగదులో సగం రూ.75లు కడితే కొత్త లోన్ ఇస్తానని చెప్పానన్నారు. తనపై మహిళా రైతు చేస్తున్న ఆరోపణలో నిజం లేదన్నారు.

విద్యుత్ నష్ట నివారణకు తనిఖీలు


మంగపేట : తనిఖీల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

టేకుమట్ల/ మంగపేట, నవంబర్ 12 : 11కేవీ ఎక్స్‌ప్రెస్ ఫీడర్‌లో విద్యుత్ లాస్ ఎక్కువ ఉండడంతో మంగళవారం విద్యుత్ అధికారులు పోల్ టూ పోల్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గృహ, వాణిజ్య, వీధి దీపాలు, పరిశ్రమల పరమైన సర్వీలను తనిఖీ చేశారు. టేకుమట్లలో 2మీటర్లు ఆగిపోగా, 6మీటర్లు కాలిపోయినట్లు గుర్తించారు. మొత్తం 218 మీటర్లు సీల్ లేకపోవడంతో వాటికి సీల్ వేశారు. గృహ సర్వీసులను వాణిజ్య పరంగా వినియోగించే 13కేసులను గుర్తించారు. భూపాలపల్లి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ పాపిరెడ్డి, సబ్ డివిజనల్ ఇంజినీర్ సందీప్ టేకుమట్ల ఏఈ మణిదీప్, చిట్యాల సబ్ డివిజనల్ ఏఈ చంద్రశేఖర్, సబ్ ఇంజినీర్ శ్రీనివాస్, సంజయ్, సుమలత పాల్గొన్నారు. మంగపేటలో మొత్తం 642 కనెక్షన్లను పరిశీలించారు. వీటిలో 156 వాణిజ్య పరమైనవి, 3పరిశ్రమల కేటగిరి, 12ఆగిపోయినవి, 9కాలిపోయినవి, సీల్‌లు లేనివి 448 మీటర్లను గుర్తించి సీల్‌లు వేశామని అధికారులు తెలిపారు. మరో నాలుగింటిని గృహ వినియోగం నుంచి వాణిజ్య విభాగానికి మార్చి, 11విద్యుత్ చౌర్యం కేసులను గుర్తించినట్లు వారు వివరించారు. తనిఖీల్లో ఏటూరునాగారం సబ్‌డివిజన్ ఇంజినీర్ సుధాకర్‌తోపాటు వివిధ మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

గోవిందరావుపేట, నవంబర్ 12 : నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలతోపాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాం డ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ముందుగా జాతీయ రహదారిపై ర్యాలీ తీశారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పోదిళ్ల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డిలు మాట్లాడుతూ పస్రా సుందరయ్యానగర్ 109 సర్వే నంబర్‌లో నివాసముంటున్న 500మందికి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 109 ఈ/అ సర్వే నంబర్ పుల్యాల వసంత పేరుతో ఇచ్చిన అక్రమ పట్టాను రద్దు చేయాలని అన్నా రు. దయ్యాల వాగు పరిసర ప్రాంతాల్లో ఉన్న వారికి ప్రభుత్వం ప్రత్యేక కాలనీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టునగర్ వరద ముంపునకు గురవుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజలకు ప్రభుత్వం సురక్షిత ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలనారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ సతీశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అంబాల మురళి, దొంది రాజేశ్, రాజేశ్వరీ, కవిత, ఐలయ్య, కృష్ణారావు, అరుణ్, జీవన్, రాజు, బ్రహ్మాచారి, రాజేశ్వరీ, సువర్ణ, శారద, సరిత, సమ్మక్క, రాంబాబు, సరిత, సులోచన, ఆంజనేయులు పాల్గొన్నారు.

ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలి


ధాన్యం తేమశాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మొగుళ్లపల్లి, నవంబర్ 12 : ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయన ఇస్సిపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, పీఏసీఎస్ గోదామును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడౌన్‌లో గన్ని సంచులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని, సకాలంలో డబ్బుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీవో వాలియానాయక్, తహసీల్దార్ సునీత, పీఏసీఎస్ సీఈవో అప్పం సాగర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడి హేయం

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో నిరసన
- నల్ల బ్యాడ్జీలు ధరించిన రెవెన్యూ ఉద్యోగులు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్


భూపాలపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు


ములుగు కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఉద్యోగులపై జరిగిన దాడిని నిరసిస్తూ ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో రెవెన్యూ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం పలువురు అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నిత్యం ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయడం హేయమన చర్యగా అభివర్ణించారు. దాడులు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, భవిష్యత్‌లో ఈలాంటి దాడులు జరుగకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో ఆయా జిల్లాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ములుగు అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్, జీటీఎన్జీవోఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మోహినుద్దీన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్, షఫీ, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఏటూరునాగారం, నవంబర్ 12 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి పోటీలకు మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలకు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో భీమయ్య, పండు, బీమా, సాగర్, చరణ్ పాల్గొని మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రిన్సిపాల్‌తోపాటు వైస్‌ప్రిన్సిపాల్ శ్రీరామ్, పీడీ పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

చిట్యాల, నవంబర్ 12 : జిల్లాలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని నైన్‌పాక బీసీ కాలనీలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ గ్రామ పరిధిలో 790 గృహాలున్నాయని, వీటిని ఐదు ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి ఐదుగురు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రతిరోజూ కనీసం 20 ఇండ్లకు తగ్గకుండా సర్వే చేయాలని ఆయన సూచించారు. సర్వే ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ కార్యదర్శి విష్ణువర్ధన్‌ను అభినందించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో రామకృష్ణ, కార్యదర్శి విష్ణువర్ధన్ ఉన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేయాలి

ములుగురూరల్, నవంబర్ 12 : గత ప్రభుత్వ హయాంలో ములుగులో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వం పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని సీపీఐఎం ములుగు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ విజయ్‌భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. టౌన్ కమిటీ కార్యదర్శి ఎండీ సద్దామ్‌హుస్సేన్ మాట్లాడుతూ ఇండ్లు అసంపూర్తిగా ఉండటం వలన అసాంఘిక కార్యక్రమాలతోపాటు యువత సిగరేట్లు, గంజాయి తాగడానికి అడ్డాగా మారినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ములుగురూరల్/కృష్ణకాలనీ, నవంబర్ 12 : ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ములుగులో 14వ తేదీన ముఖ్యఅతిథితో ప్రారంభోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌ను స్మరించుకోవడం, 17న విద్యార్థులకు వ్యాసరచన, 18న వక్తృత్వ పోటీ, 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. భూపాలపల్లిలో 14న చిత్రలేఖనం, 15న పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన పోటీలు, 17న వక్తృత్వ పోటీలు, 18న పాటల పోటీలు, 19న రంగోలి, 21న వారోత్సవాల ముగింపు ఉంటుందన్నారు.

ఎన్యుమరేటర్లకు రెమ్యునరేషన్ ఇవ్వాలి

ఏటూరునాగారం, నవంబర్ 12 : కుల గణన సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా రెమ్యునరేషన్ ఇవ్వాలని, కుల గణన చేస్తున్న ఎన్యుమరేటర్లకు పనిభారం తగ్గించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య, కార్యదర్శి వాసుదేవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్యుమరేటర్‌కు వంద కుటుంబాల లోపు సర్వే చేసే విధంగా చూడాలని కోరారు. కలెక్టర్ పునరాలోచన చేసి ఎన్యుమరేటర్ల సంఖ్య పెంచాలని కోరారు. రెమ్యునరేషన్ కుటుంబాల సర్వే ఆధారంగా క్రోడీకరించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

ములుగురూరల్, నవంబర్ 12 : ములుగు జిల్లాలో రెండో విడుత దళిత బంధు లబ్ధిదారులకు డబ్బులు అందేలా మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేశ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మదిర నియోజకవర్గంలోని చింతకాని మండలానికి 2వ విడుత నిధులు ఇటీవల విడుదల చేశారని అన్నారు. కలెక్టర్ అకౌంట్‌లో డబ్బులను తక్షణమే జమ చేసే విధంగా మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ పథకాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని దళిత కుటుంబానికి రూ.12లక్షలు అందించాలని అన్నారు.

బాధితురాలికి గండ్ర గౌతమ్‌రెడ్డి పరామర్శ

కృష్ణకాలనీ, నవంబర్ 12 : అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు సింగనవేణి చిరంజీవి యాదవ్ తల్లి కొమురక్కను జీఎంఆర్ఎం ట్రస్ట్ సీఈవో, పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతమ్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం చిరంజీవి యాదవ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 12 : ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బీసీ మర్రిగూడెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పూనెం రంజిత్(26) అనే యువకుడు రోజూ మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. సోమవారం రాత్రి కూడా మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. కుటుంబ సభ్యులు మద్యం తాగవద్దని చెప్పడంతో మనస్తాపానికి గురైన రంజిత్ సోమవారం రాత్రి ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

కౌన్సెలింగ్‌కు హాజరుకావాలి

గణపురం, నవంబర్ 12 : డీఎంఎల్టీ, డీఈసీజీ పారామెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 21న నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులు స్టడీ సర్టిఫికెట్, కులం, ఆధార్, స్వీయ ధ్రువీకరణ పత్రంతో పాటు టెన్త్ , ఇంటర్ లాంగ్ మెమోలు, టీసీతో హాజరు కావాలని సూచించారు.

వలస ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమిస్తాం

మంగపేట, నవంబర్ 12 : వలస ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమిస్తామని సీపీఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం భవనంలో మాజీ మండల కార్యదర్శి ఎన్ఎస్ ప్రసాద్ అధ్యక్షతన 6వ మండల మహాసభ నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోడు రైతులపై దాడి చేస్తే సహించేది లేదన్నారు. ఆచరణకు యోగ్యం కాని హామీలను గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తే, కేంద్రంలో బీజేపీ మత రాజకీయాలు చేస్తూ దేశాభివృద్ధిని కుంటుపడేస్తున్నదన్నారు.

టోల్ ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కృష్ణ కాలనీ, నవంబర్ 12 : విద్యుత్ సరఫరాలో మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో టోల్ ఫ్రీ 1912 నంబర్‌ను అన్ని ట్రాన్స్‌ఫార్మర్లపై ముద్రిస్తున్నామని భూపాలపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ బీ మల్హార్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా రైతులు నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.